ANDHRA JYOTI VIJAYAWADA Regd No H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ నార్ల వెంకటేశ్వరరావు

ఉదయం ★★★ Telephones : 74212, 74343

121971

సంపుటి 15
సంచిక 48

విజయవాడ, ఆగస్టు 18, 1974 ఆదివారం

6 పేజీలు
25 పైసలు

68 సంవత్సరాలుగా దేశ ప్రఖ్యాతి గాంచిన
నారసింహాలేహ్యం (రజస్వల పిడిమాత్రు)
పాలామృత్రీ పపేదామృత్రీ రజతము కంకుమపువ్వు మొ॥ అనేక వస్తు సముదాయము. అన్ని విధములైన బలహీనతలను పోగొట్టి పుష్టి కలుగు శ్వసము మిక్కిలి బలము కలిగించుటలో అత్యుత్తమ మయినది.
220 గ్రా. డబ్బా రు. 6-25. పోస్టేజీ అదనము
పి.శి.ఏ.అండ్ కో. సికిందరాబాదు, ప్రకాశం జిల్లా
పెద్ద క్వాంటిటీలకు, వైద్య సలహా ఉచితము. ఎజెన్సీలు ఇవ్వబడును.

జ్యోతి సప్లిమెంట్ 1
ఆగస్టు-1974 వెల : రు. 2-50
బాపు ముఖచిత్రంతో బొమ్మ హేమాదేవి రచన
అభిలాష (హాస్య నవల)
పుల్లాడి వెంకట కృష్ణమూర్తి అద్భుత సృష్టి
మేఘమాల (సీరియల్ ప్రారంభం)
వివరాలకు : జ్యోతి సప్లిమెంట్, 74 శివాజీ స్ట్రీట్, మద్రాసు-17



న్యూఢిల్లీలోని ఎర్రకోటపై స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం చేస్తున్న ప్రధాని ఇందిరా గాంధి

రాష్ట్రపతి ఎన్నికలో పోలింగ్ సమాప్తి

744 మంది పార్లమెంటు సభ్యులలో 658 మంది ఓటింగ్

న్యూఢిల్లీ, ఆగస్టు 17 — భారత రాష్ట్రపతి ఎన్నిక సందర్భంగా దేశ రాజధానిలోను వివిధ రాష్ట్రాల రాజధానులలోను జరిగిన పోలింగ్ నేడు అయిదు గంటలకు ముగిసింది.

ఢిల్లీలోను, 21 రాష్ట్రాల రాజధానులలోను పోలింగ్ ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమై సాయంత్రం అయిదు గంటలకు ముగిసింది. 20 వ తేదిన ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

మొత్తం ఓట్లలో కాంగ్రెసుపార్టీకి దాదాపు 65 శాతం ఓట్లు వున్నందువల్ల శ్రీ వి.వి.గిరి ఫఖరుద్దీన్ అలీఅహ్మద్ విజయం తథ్యమని భావిస్తున్నారు.

గెలిచిన అభ్యర్థి ఇండియా ఆరవ రాష్ట్రపతిగా ఆగస్టు 24 వ తేదిన ప్రమాణ స్వీకారం చేస్తారు.

పార్లమెంట్ సభ్యులలో 90 శాతం ఓటింగ్

మొత్తం 744 మంది పార్లమెంట్ సభ్యులలో 90 శాతానికిపైగా తమ ఓటింగ్ హక్కును వినియోగించుకున్నారు

రాష్ట్ర రాజధానులలో ఓటు చేయడానికి 24 మంది ఎం. పి లు అనుమతి కోరారు.

శ్రీ త్రిదిబ్ చౌధురికి ఎనిమిది కాంగ్రెసేతర పక్షాలు మద్దతునిచ్చి, దీనితో ఐదు కొన్ని చిన్న పార్టీలు, ఇండిపెండెంటు కాంగ్రెసు మంచి తమ అంతరాత్మ ప్రబోధాన్ని అనుసరించి ఓటు చేసేవారు ఓటు చేయాలని బోధిస్తున్నారు శ్రీ మధుదండావతే చెప్పారు.

పార్లమెంటులో తమ్మినిస్తు పార్టికి చెందిన 36 మంది, మరి కొంతమంది చెందిన ఎనిమిదిమంది ఓటింగులో పాల్గొనలేదు

రాజధాని వెలుపల ఓటు చేయడానికి అనుమతి కోరిన 31మందిలో ఇద్దరు ముస్లిం లీగ్ సభ్యులు వున్నారు.

658 మంది పార్లమెంటు సభ్యులు పలువురు సభ్యులు (అధ్యక్షులు చెందిన ఇద్దరు, ఉత్తర ప్రదేశ్ త్రిపురలకు చెందిన ఇద్దరు) ఢిల్లీలో ఓటు వేశారు.

పోలింగ్ లో అసక్తిని వ్యక్తంచేస్తూ పాల్గొనడం కావడానికి అరగంట ముందుగానే పార్లమెంటు సభ్యులు బ్యాలెట్ ఓట్లు వేశారు.

ప్రధానిచే ఓటు పోలు

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యదర్శి శ్రీ రాజీవ్ మొట్టమొదటి ఓటు వేశారు. ఆరిక మంత్రి శ్రీ జగజీవన్ పెంటగాగ పీలంరంగు చీర ధరించి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి "పోలింగ్ గది"కి వచ్చారు ప్రధాని "గుర్తు లేని చీటీ" తీసుకొని పోలింగ్ జరుగుతున్న కాన్ఫరెన్సుహాలులోకి వేగంగానడిచివెళ్ళారు. సరిగా 10.50 నిముషాలకు ప్రధాని తమ ఓటు పోలు చేశారు.

పోలింగ్ గదిలో కేవలం ఒక నిముషం తరువాత శ్రీమతి గాంధి బయటకు వచ్చిన వెంటనే కెమెరాలు ఒక్కసారిగా "క్లిక్" అన్నాయి.

అపెక్స్ కోర్టు తొలి స్థానిక కార్యాలయం ఆవరణలో పోలింగ్ బూత్ పై వంతెనపై ఇవ్వాలి.

శ్రీమతి గాంధి తరువాత ఆరిక మంత్రి శ్రీ వై. బి. చవాన్, హోం మంత్రి శ్రీ దినేశ్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ బండ్రపల్లి యాదవ్ ఓట్లు వేశారు.

మొదటి పది నిముషాలలోనే నూరుమంది పార్లమెంటు సభ్యులు తమ ఓట్లు పోలు చేశారు.

మొదట ఓటు చేసినవారిలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ రంజిత్ వారాయణ్ మిశ్రా కూడా వున్నారు.

పోలింగు ప్రారంభం కావడానికి అరగంటముందు రాష్ట్రపతి ఎన్నికలలో ప్రతిపక్ష అభ్యర్థి శ్రీ త్రిదిబ్ కుమార్ చౌధురి వచ్చి పోలింగ్ ఏర్పాట్లను తనిఖీచేశారు.

విద్యాశాఖ మంత్రి శ్రీ నూరుల్ హసన్ ప్రణాళికాశాఖ సహాయమంత్రి శ్రీ మోహన్ ధారియా మొదటి ఎది నిముషాలలో ఓటు చేసినవారిలో వున్నారు

సి. పి. ఐ. సభ్యులచే ఓటింగ్ బహిష్కరణ

ఓటింగ్ చేయవద్దని తమ పార్టీ అదేశించిందున సి. పి. ఐ. సభ్యులెవరూ క్యూలో కనిపించలేదు.

డి. ఎం. కె. సభ్యులు పెద్ద సంఖ్యలో వచ్చి ఓటు చేశారు

మొత్తం 711 మంది పార్లమెంటు సభ్యులు, నిర్ణయం కానవలసిన సభ్యులు ఓటుచేయవలసివుంది

హైదరాబాద్‌లో

హైదరాబాద్, ఆగస్టు 17. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి చెందిన 282 మందికిగాను తొమ్మిది మంది మినహా మిగిలిన అందరూ నేడు ఓటు చేశారు పోలింగ్ సమయం పూర్తికావడానికి మూడు గంటల ముందే వీరు ఓట్లు వేశారు.

ఎం. పి. శ్రీ రామేశ్వరరావు కూడా ఇక్కడే ఓటు వేశారు

ఓటు చెయ్యనివారిలో ఎనిమిది మంది పి. పి. ఐ. సభ్యులు. ఒకరు ఆంధ్రప్రదేశ్ ప్రోగ్రెసివ్ డెమోక్రాటిక్ సభ్యుడు శ్రీ మంద్రపల్లి హనుమంతరావు అయన అనారోగ్యంవల్ల నిర్ణీత సమయానికి హైదరాబాద్ చేరుకోలేక పోయారు.

పోలింగ్ జోరుగా సాగింది. మొదట ముఖ్యమంత్రి శ్రీ శ్రీ వెంకట్రావు ఓటువేశారు. చివరికి ఓటు చేసినవారు విద్యుత్ శక్తి శాఖ మంత్రి శ్రీ రాజారాం.

అసెంబ్లీలో 288 మందికిగాను కాంగ్రెస్ బలం 218 మిగిలినవారు సి. పి. ఐ.8, సి.పి ఎం-1 ఇండిపెండెంట్లు-57. ఇద్దరు ఇండిపెండెంట్లు ఎన్నికల కమిటీలను బహిష్కరించి వున్నందు వారు ఓటు హక్కు కోల్పోయారు మూడు స్థానాలు ఖాళీగా వున్నాయి.

ప్రధానికి అభ్యర్థి శ్రీ త్రిదిబ్‌కు ఎన్నికల ఏజంటు ఎవరూ లేరని అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి శ్రీ ఎ. శంకరరెడ్డి తెలిపారు.

సాయంత్రం అయిదు గంటలకు పీలంరంగు చీర ధరించి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి "పోలింగ్ గది"కి వచ్చారు

గంట ముందుగానే గుజరాత్‌లో పోలింగ్ సమాప్తి

గాంధీనగర్, ఆగస్టు 17— రాష్ట్రపతి ఎన్నిక సందర్భంలో ఇక్కడ పోలింగ్ నిర్ణీత వ్యవధికంటె గంట ముందుగా ముగిసింది.

ముగ్గురు పార్లమెంటు సభ్యులు శ్రీ డి. డి. దేశాయి (కాం). శ్రీ హెచ్. ఎం. పటేల్ (స్వతంత్ర) శ్రీ పి. జి. మావలంకర్ (ఇండి) లు నేటి సాయంత్రం 4.00 గంటలకు ఓటువేశారు.

ఇక్కడ అసెంబ్లీని రద్దుచేసినందువల్ల ఈ రాష్ట్రంలోని ఓటుచేయవలసిన 87 మంది రాజ్యసభ సభ్యులు మాత్రమే అర్హులు.

రాజ్యసభలో మూడు సీట్లు, 87 కలపగా ఒక స్థానం ఖాళీగావుంది.

తమిళనాడు

తమిళనాడు అసెంబ్లీలో 234 మందికిగాను 214 మంది, ఎనిమిదిమంది ఎం.పిలు పేర్కొన రాష్ట్రపతి ఎన్నికలో ఓటు చేశారు అయిదుగురు పి.సి.ఐ అరుగురు ముస్లిం లీగ్ సభ్యులు గాక తొమ్మిదిమంది శాసనసభ్యులు ఓటింగ్‌లో పాల్గొనలేదు. 11 మంది ఎం. పి.లు ఇక్కడి ఓటు చేయడానికి అనుమతి అడిగితగా, ఎనిమిది మంది మాత్రమే ఓటు చేశారు.

తొలిత ఓటుచేసినవారిలో ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి శ్రీ ఎం. జి. రామచంద్రన్ కూడా వున్నారు.

పాల్గొనలేదారిగా బలాబలాలు:— డి. ఎం. కె-161, అన్నా డి ఎం. కె-15, కాంగ్రెస్-6 ఫార్వర్డ్‌బ్లాక్-6, సంస్థా కాంగ్రెస్-13 స్వతంత్ర-5, తమిళనాడు కమ్యూనిస్టు పార్టీ-2, టి. ఎం. కె-2, తమిళ అరసు కళగం-1 ఇండిపెండెంట్లు-2, స్పీకర్-1.

కేరళ

తిరువనంతపురం, ఆగస్టు 17— కేరళ అసెంబ్లీలో 133 మందికిగాను 102 మంది, నలుగురు ఎం. పిలు వెళ్ళకుండ ఓటు చేశారు.

ఓటు చెయ్యని 31 మంది అసెంబ్లీ సభ్యులలో ముఖ్యమంత్రితో సహా అయిదుగురు మంత్రులు వున్నారు.

ఇక్కడ ఓటుచేయడానికి అనుమతి లభించిన నలుగురు ఎం. పిలలో ఒకరైన శ్రీ ఎ. కె. గోపాలన్ మెడికల్ కాలేజి నుంచి కారులో పోలింగ్ కేంద్రానికి వెళ్ళి ఓటువేసి తిరిగి ఆసుపత్రికి వెంటనేవచ్చారు.

భోపాల్

మధ్య ప్రదేశ్ అసెంబ్లీలో 290 మంది సభ్యులలో 279 మంది ఓటుచేశారు. వారిలో 226 మంది కాంగ్రెసు సభ్యులు కాగా, 45మంది జనసంఘ సభ్యులు, నలుగురు పోషిత్రులు, నలుగురు ఇండిపెండెంట్లు.

అయిదుగురు సభ్యులుగల తమ్మినిస్తు పార్టీ ఓటింగును బహిష్కరించింది. కాగా, అయిదుగురు కాంగ్రెసు, ఒక జనసంఘ సభ్యుడు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

సిమాలో

సిమా, ఆగస్టు 17— హిమాచల్ ప్రదేశ్‌లోని 67 మంది అసెంబ్లీ సభ్యులు నేడు ఓటువేశారు ఒక రాజ్యసభ సభ్యుడు

(మిగతా 3 వ పేజీలో)

"రైల్వే బార్జీలు పెంచుతారట!"

"పెంచడం దేనికి? ఉన్న ఈ సెకండ్ క్లాస్ కూడా తీసేసి, అంతా ఫస్ట్ క్లాసే అంటే సరిపోతుందిగా"

రాష్ట్రాభివృద్ధి బుణ సేకరణ

16.25 కొట్ల మేరకు ప్రభుత్వ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17— 1984 రాష్ట్రాభివృద్ధి బుణం 16.25 కోట్ల రూపాయల కొనుగోలు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలకై నేడొక ప్రకటన జారీచేసింది. ఈ నిర్ణయాలకు ఆమోదం పడితే దేశవ్యాప్తం.

16 రాష్ట్రాలచే కొత్త బుణాల సేకరణ

16 రాష్ట్రాలు 205.25 కోట్ల రూపాయల మేరకు కొత్త బుణాలు సేకరించుటకై ప్రకటించినట్టు రిజర్వుబ్యాంకు నేడు తెలియజేసింది.

ఇండియా రిజర్వు బ్యాంకు కొత్తగా ఏర్పాటైన కేంద్ర సెక్టేట్ ఏజెన్సీ సభ్యులతో కార్పొరేషన్లకు ఇచ్చే వరకు మొత్తాన్ని రెండు కోట్ల మంచి అదు కోట్ల రూపాయలకు పెంచినట్టు కొచ్చిన వార్త.

ముఖ్యమైన రూట్లలో ఈ ఏడాదిలోనే బస్సుల జాతీయకరణ

విజయవాడ, ఆగస్టు 17— చిత్తూరు నుంచి శ్రీ కాళహస్తి వరకు రాష్ట్రంలో అన్ని ప్రధాన మార్గాలలోను బస్సు సర్వీసులను ఈ సంవత్సరంలోనే రోడ్డు రవాణా సంస్థ స్వాధీనం చేసుకోగలదని జనరల్ మేనేజర్ శ్రీ అజిత్ సింగ్ నేడు విల్లడించారు.

ఈ నిర్ణయం ఏదిగోజాం క్రితమే జరిగింది అయిన నేడిక్కడ వత్తికా విలేకరులకు తెలియజేశారు. సంస్థకు చెందిన ఏర్పాట్లు ఇదివరకే వున్నచోట్ల ముందుగా జాతీయకరణ జరుగుతుంది. ఆ రూట్లలో అయన విల్లడించారు.

ఇరుగు వందల బస్సులను ప్రవేశపెడతామని అయినప్పటికీ. వచ్చేసంవత్సరానికి మొత్తం బస్సుల సంఖ్య 4500 అయ్యేటట్టుగా తమ కాము పెయ్యి బస్సులకు ఆర్డరు ఇవ్వనుంది. ఇందుకు 13 లేక 14 కోటరూపాయల వ్యయం కాగలదని శ్రీ సింగ్ చెప్పారు.

అయితే ప్రణాళిక అంతు వాటికి రాష్ట్రంలో బస్సురూట్లను జాతీయం చేయడానికి ఆర్. టి. సి. వంకల్పించినట్టు

హరిజన హాస్టళ్ళలో వసతుల తగ్గింపు ఆరోపణ

శాసనసభలో మంత్రి శ్రీ భాట్టం ఖండన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17—హరిజనులు ఇతర పిల్లలకు వరాం విద్యార్థులకు హాస్టల్ సౌకర్యాలను వెట్టి ప్రభుత్వం తొలగించలేదని, పైగా తలకు 40 మంది 80 రూపాయలకు సహాయాన్ని పెంచిందని, ఇంతకు ముందు లేని వృత్తివిద్య, పోలు గ్రామాలలో కొత్తగా విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని పంచాయతీ సంక్షేమశాఖ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి నేడు రాష్ట్ర శాసనసభలో చెప్పారు.

పాంఘిక సంక్షేమం హాస్టళ్ళలో వుండుచున్న విద్యార్థులకు అవకాశ వేళలు గురించి జరిగిన వ్యవస్థ తర్చికు సమాధానంగా మంత్రి ఒక ప్రకటన చేశారు.

ప్రభుత్వం ఒక్క హాస్టల్‌ను మాత్రం రద్దు చేయలేదని శ్రీ శ్రీరామమూర్తి స్పష్టం చేశారు. మేనేజ్‌మెంటను మాత్రం తొలగించి. నిర్వహణా బాధ్యతను విద్యార్థులకే అప్పగించడం జరిగిందని మంత్రిచెప్పారు. మధ్య మధ్యలోను పెట్టి, వారికి ఒక్కొక్క విద్యార్థికి 50 రూపాయల చొప్పున చెల్లించే బదులు 80 రూపాయలు చెల్లించి విద్యార్థులనే వ్యయంగా నిర్వహించుకోవలసిందిగా ప్రభుత్వం కోరదలచిందని మంత్రి తెలిపారు.

హాస్టళ్ళలో సీట్ల సంఖ్య తగ్గించలేదు, కాగా సీట్ల సంఖ్య ఇంకా పెంచడం జరిగిందని అయిన చెబుతూ. వివిధ రంగాలలో హాస్టళ్ళలో వున్న వసతి సౌకర్యాన్ని మంత్రి వివరించారు.

రాష్ట్రంలో ఇప్పుడు మూడు బాలికల వసతి గృహాలు మాత్రమే వుండగా, 500 మంది బాలికలకు అవకాశం కల్పించే విధంగా 17 వసతి గృహాలను నెలకొల్పాలని తలపెట్టినట్టు శ్రీ భట్టం చెప్పారు.

మంత్రి ప్రకటన చేస్తున్నప్పుడు మార్క్సిస్టు సభ్యుడు శ్రీ ఓంకారి, ప్రతిపక్ష ఉపనాయకుడు పదేపదే అడ్డుతగిలారు

ముఖ్యమంత్రి తొక్కిపట్టుకొని, విద్యార్థులకు కొత్త ఎన్నికలు వలన ఎటువంటి ఇబ్బంది కలగకుండా లేదు. కాని, హాస్టళ్ళ పేరుతో డబ్బు కాజేయడానికి అలవాటుపడ్డ వాళ్ళకు నష్టం కలుగుతున్నది. అందుకే వాళ్ళు బాధపడుతున్నారు మేము చూస్తాము ఏమి జరుగుతుందో! మిరు బెదిరిస్తున్నారు కదా! అన్నారు.

అంతకుముందు శ్రీ ఓంకార్, కాంగ్రెసు సభ్యుడు శ్రీ మంగళగిరి నాగదాస్ తమ ప్రసంగాలలో, ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకొనకపోతే విద్యార్థులు తిరుగుబాటు చేయగలరని హెచ్చరించారు.

అధిక ధరలపట్ల కఠినంగా మార్కెట్ల అధ్యయనం అగస్టు 15 వ తేదిన పెద్ద ఎత్తున జరిగినట్టు ముఖ్య వార్త.

పిల్లిని చంపిన ఎలుకలు

బెంగుళూరు, ఆగస్టు 17— ఎలుకలు తుంటలు ఉత్తర కర్ణాటక లోని బీదర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఎలుకల తిరువళ్ళడ ఎంతగా వున్నదంటే, తినబండారాలు చేతపట్టుకుని పిల్లలు నడిచు పే వారిపై కూడా అవి దాడి చేస్తున్నాయి.

బీదర్ జిల్లా కానిస్టేబుల్ ఒకరు శ్రీ మనోజ్ ఆసర్ ఎన్నికలవారికి ఈ విషయాలు చెప్పారు. ఎలుకలను వేటాడేందుకు దుకాణం యజమాని ఒకరు తన నివాసం గదిలో పిల్లిని పెట్టాడు. వెంటనే పిల్లి తన పని ప్రారంభించింది. రెండు రోజులు దుంపింది.

అయితే మరు రోజు దుకాణదారు తలుపు తెరిచేసరికి, పిల్లి చీల్చి చెండాడబడి వున్నది. దాని చుట్టూ ఇంకా పోరాడుతూ వున్న ఎలుకలు మూగి వున్నాయి.

పిల్లలు కూడా ఎలుకలతో వేగలేక పోతున్నారు. వీరి ప్రమాదం రోజు రోజుకు ఆందోళనకరంగా తయారవుతున్నదని అయిన అన్నారు

గుంతకల్ డివిజన్‌పై రాష్ట్రం విజ్ఞప్తికి కేంద్రం తిరస్కృతి

అసెంబ్లీలో మంత్రి శ్రీ వెంకటరావు వెల్లడి

హైదరాబాద్ ఆగస్టు 17— గుంతకల్ డివిజను దక్షిణ మధ్య రైల్వేకు మార్చాలని రాష్ట్రప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చిందని పి. డబ్ల్యు. డి కాలు మంత్రి శ్రీ చక్రధర్ వెంకటరావు నేడు అసెంబ్లీలో శ్రీ ఎం. నాగిరెడ్డి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఎరిపాలదా సంతుష్టమైన సౌలభ్యం దృష్ట్యా లేదా నిర్వహణ సౌకర్యం దృష్ట్యా మాత్రమే ఒక మండలంలోని డివిజను మరొక దానికి మార్చడం జరుగుతుందని. అంతేకాక రాష్ట్రాల పరిధి ప్రాతిపదికపై రాష్ట్రాల పునర్విభజన ప్రాతిపదికపై జరిగిందని కేంద్రం స్పష్టం చేసినట్టు మంత్రి చెప్పారు.

హోటల్స్‌లో కనీసపు వేతనాలు

గుంటూరు పట్టణంలోని హోటళ్ళలో కనీసపు వేతనాలు అమలుపై రిట్ అప్పీల్‌ను అనుమతించిన హైకోర్టు ఏకసభ్య జారీ చేసింది. ఆ తర్వాత అప్పీల్‌ను కొట్టివేసినందున కనీసపు వేతనాల అమలును తర్చలు గెలవనలేదని కార్మిక మంత్రి శ్రీ కె. బాబాను శ్రీ ఎన్. వెంకటస్వామి ప్రశ్నకు జవాబుగా తెలియచేశారు.

కనిగిరి రిజర్వాయరు

కనిగిరి రిజర్వాయరులో పూడికతీయడం జరగ వ్యయపరమైన కష్టమంగా తెలిసినదని మరమ్మతు ఇరిగేషన్ మంత్రి శ్రీ కృష్ణమూర్తి రాయుడు రాయుడు రెడ్డి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. పోషణకు ప్రాతిపదిక పూర్తి కలుపుకొనడం కనిగిరి రిజర్వాయరులో పూడికతీయడం వాటి నుంచి తగిలోతు దని అయిన అన్నారు.

కర్రి సారా సంఘటన

తమిళనాడులో గుంటూరు జిల్లాలో జరిగిన కర్రి సారా సంఘటనలో 29 మంది ప్రాణాలుకోల్పోయారని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శ్రీ పి.వి.కె. రావుకు తెలియజేశారు. సారా మేడిల్ ఆల్కహాలు కలిసి దుర ఈ మరణాలు సంభవించాయని అయిన అన్నారు.

కల్లుగీతకారులు సారా రెడీ అతని అనేటంటు, మెథో కాస్మెటిక్స్, ఫార్మాస్యూటికల్స్ బ్రాండ్లు దాదాపు ది. అతని అనేస్టింటు ఈ సందర్భంలో అనేసు అయినా కే. వారిని జుడిషియల్ కస్టడీలో వుంచారని కల్లుగీతకులు, కాస్మెటిక్ సంస్థకు లైసెన్సులు రద్దు చేశారని అయిన చెప్పారు. ఇంతేకాక, మంగళగిరి ఎక్సైజ్ సబ్‌ఇన్‌స్పెక్టరును, గుంటూరు సర్కిల్ ఇన్‌స్పెక్టరును సస్పెన్షన్‌లో వుంచారని కూడా అయిన అన్నారు.

మెథో కాస్మెటిక్స్ నుంచి కర్రి అరకు తీసుకు నమూనా జరిగింది. సర్కిల్ ఇన్‌స్పెక్టరును సస్పెండు చేశారని గుంటూరు ఎక్సైజ్ సూపరింటెండెంటు మంచి అసిస్టెంటు సూపరింటెండెంటు మంచి వివరాలు కోరుతున్నారని ముఖ్యమంత్రి చెప్పారు

క్రికెట్ నుంచి సోబర్స్ నిష్క్రమణ

లండన్, ఆగస్టు 17— వెస్ట్ ఇండీస్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, మెటి అల్ రౌండర్ గెరీ సోబర్స్ ఈ క్రికెట్ సీజన్ అనంతరం, ప్రతిపక్షేతి క్రికెట్ నుంచి విరమించుకున్నారు. ఈ విషయాన్ని అయిన నేడు ఇక్కడి ప్రకటించారు.

నిరవధికంగా అసెంబ్లీ

వాయిదా: మొత్తం 19 బిల్లులకు ఆమోదం

హైదరాబాద్, ఆగస్టు 17— ఆంధ్రప్రదేశ్ శాసనసభ నేడు నిరవధికంగా వాయిదాపడింది. మధ్యాహ్నం శ్రీ పి. రంగారెడ్డి ఈ విషయం ప్రకటిస్తూ, ప్రజల క్షేమాన్ని దృష్టిలో వుంచుకుని తాను ఓటింగుమెరకు పథకాల కార్యకలాపాలలో పాల్గొన్నారని పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరు ఎటి అనేకానేక విషయాలకు తమకాక, కార్యక్రమాలలో పాల్గొన్నారని అయిన అన్నారు. తాము ప్రతి ఒక్కరం సభలలోకి వ్యవహరించేటప్పుడు వ్యవహరించే తమ తమ వ్యవహారాలకు బాధ్యతవహించి కూడా అయిన అన్నారు.

ఆర్డినెన్సు పరిమాణాలు జారీ 205 ప్రాంతీయ ఉత్తర్వులు 45 దఫాలుగా 206 గంటల పాటు సమావేశమయింది. ప్రశ్నలు 26 ప్రసంగాలు చేయగా, సభ్యులు 110 ప్రసంగాలు చేశారు. మొత్తం 19 బిలులు ఆమోదించారు.

అసెంబ్లీలో మూడు స్థానాలు ఖాళీగా వున్నాయి. మొత్తం సభ్యులు 288 మంది.

ఇందులో కాంగ్రెసు-218, పోలిస్ డెమోక్రాటిక్ పార్టీ-11, సి. పి. ఐ.8, ఎ. పి. పి. డి-8 ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్-8, ఇండిపెండెంటు-22, ఇందులో ఏడు మంది వున్నారు.

రాష్ట్రపతి ఎన్నికలో పోలింగ్ విశేషాలు

పాట్నా, ఆగస్టు 17— రాష్ట్రపతి ఎన్నికలో కాంగ్రెసు సభ్యులు ఓటుచేయకుండా ఘెరావ్ చేయడానికి ఎదుణ విద్యార్థి కార్యాచరణ సమితి చేసిన ప్రయత్నం ఇందుకు ఒక్క సందర్భం కూడా రాకపోవడంతో విఫలమైంది.

మధ్యాహ్నానికి మాత్రం పది పన్నెండు మంది యువకులు సైకిళ్ళమీద వచ్చారు. ఏదాడులేగాడు తప్ప వారు ఎవరినీ అడ్డుకోలేదు. శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అనుయాయి జరిగిన ఉద్రేకించిన కాల్పుల సంఘటన సందర్భంలో అందు అయిన కావలసివచ్చాడు. ఇందిరా కాంగ్రెస్ వాయకుడు అయిన శ్రీ పుతేరాయిను హజారిబాగ్ సెంట్రల్ జైలునుంచి పోలీసు కాపలాతో ఓటు చేయడానికి తీసుకువచ్చారు

బొంబాయి: ఇటీవల యూత్ కాంగ్రెసు ప్రతినిధులకు, పోలీసులకు బుల్వారీలో జరిగిన ఘర్షణలో లాఠీఛార్జీకి గురి అయిన మహారాష్ట్ర కాంగ్రెసు ఎం. ఎల్. ఎ శ్రీ విలాస్ పావంత్‌ను నేడు ఇక్కడికి వెల్లవర్‌లో తీసుకువచ్చారు. చేతికి కట్టు కట్టి వున్నందున పంక్చరు చేయలేక అయిన బ్యాలట్ పత్రం పై ప్రతిముద్ర వేశారు.

చక్రాల కుర్చీలో వచ్చి ఓటుచేసిన సభ్యుడు

న్యూఢిల్లీ, ఆగస్టు 11— ఎడిబాతంతో బాధపడుతున్న కాంగ్రెసు పార్లమెంటు సభ్యుడు శ్రీ జెంగపేం ఇరువురు వ్యక్తుల సహాయంతో, చక్రాల కుర్చీలో వచ్చి ఓటు వేశారు.

జైపూర్‌లో

జైపూర్, ఆగస్టు 17— రాష్ట్రపతి ఎన్నికలో పోలింగ్ ప్రారంభం అయిన మొదటి 30 నిముషాలలో నే 184 మంది సభ్యులలో కేవలం 15 మంది మాత్రమే ఓటు చేశారు

శ్రీమతి శకుంతలా శ్రీవాస్తవ స్పీకర్ శ్రీ రామ్ కిశోర్ వ్యాస్ మొదటి ఓట్లు వేశారు.

పాట్నాలో

పాట్నా, ఆగస్టు 17— రాష్ట్రపతి ఎన్నిక ప్రారంభం అయిన మొదటి గంట కాలంలో దాదాపు 50 మంది దీహాడు శాసనసభ్యులు ఓటు చేశారు.

వారిలో ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ కూడా వున్నారు.

గౌహతిలో

గౌహతి, ఆగస్టు 17 — రాష్ట్రపతి ఎన్నిక ఇక్కడి ప్రారంభం అయిన మొదటి రెండుగంటల కాలంలో అస్సాం అసెంబ్లీలో 75 మంది సభ్యులు తమ ఓటువేశారు. ముఖ్యమంత్రి శ్రీ ఎస్ సి. సైకియా ప్రభృతులు మొదట ఓటువేసిన వారిలో వున్నారు.

రేడియో సర్టిఫికెట్ కోర్సు

రేడియో సర్వీసింగ్ సర్టిఫికెట్ కోర్సుకు స్త్రీ, పురుష అభ్యర్థులనుండి దరఖాస్తులుకోరబడుచున్నవి. అభ్యర్థుల విద్యార్హతలు:10వ తరగతి లేక మెట్రిక్ ప్యాసయిన లేక పూర్తిచేసిన స్త్రీ, పురుష అభ్యర్థులు అర్హులు. శిక్షణకాలము; రెండు సంవత్సరములు సర్టిఫికెట్ కోర్సు ఐ.టి.ఐ. సమానరించియుండును. సర్టిఫికెట్ ఈ విద్యా సంస్థలో ఉత్తీర్ణులయినవారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే సర్టిఫికెట్ జారీ చేయబడును. 25 పైసల స్టాంపులు అంటించిన స్వంత చిరునామా వ్రాసిన కవరు పంపి ప్రాస్పెక్టస్ పొందవచ్చును.

సెక్రటరీ : జవహర్ ఎలెక్ట్రానిక్ & టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్, విజయవాడ—2.



1974 ఆగస్టు 18 ఆదివారం	1974 ఆగస్టు 19 సోమవారం
శ్రీ ఆనంద నామ సంవత్సర ఆ. శా. శుద్ధ పాడ్యమి: రా॥ 10.36 వరకు: రా॥ 10.32 వర్జ్యం: ఉ॥ 11.21 నుంచి 12.10 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర ఆ. శా. శుద్ధ విదియ: రా॥ 8.18 వరకు: రా॥ 9.01 వర్జ్యం: ఉ॥ 6 02 లకుం. రాత్రి 3.50 లకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

అంచనాల తారుమారు

ఇకనుంచి ఏడాదికి రెండేసి జనరల్ బడ్జెట్లు, రెండేసి రైల్వేబడ్జెట్లు పరిపాటి కావచ్చు. లేక మూడేసి బడ్జెట్లు అవసరమైనా కావచ్చు.

ఒక బడ్జెట్ అంచనాలను పూర్తిచేసుకొని, వాటికి పార్లమెంటు ఆమోదం పొందీ పొందడంతోనే మరొక బడ్జెట్ అవసర మౌతున్నది. మొదటి బడ్జెట్‌లో ఆశించిన ఆదాయం రాక పోవడం, వ్యయం పెరగడం, ముందు అనుకున్న లోటు హెచ్చడం—వీటన్నింటితో ఏ బడ్జెట్ అంచనాలకు నిలకడ లేకుండా పోతున్నది.

జనరల్ బడ్జెట్‌లో మొదట అనుకున్న లోటు ఏ నాలుగైదురెట్లో పెరిగిపోవడంతో సప్లిమెంటరీ బడ్జెట్ అవసరమైంది. ఇప్పుడు మొదటి రైల్వే బడ్జెట్ అంచనాలు తారుమారు కావడంతో దానికి సప్లిమెంటరీ బడ్జెట్ అవసర మౌతున్నది. దీన్ని వచ్చే బుధవారంనాడు ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తున్నది.

ఇంతకుముందు రవాణా రేట్లు, ప్రయాణాల ఛార్జీలు పెంచడంవల్ల 136 కోట్ల రూపాయల అదనపు ఆదాయాన్ని ప్రభుత్వం అంచనా వేసుకున్నది. అయినా, భర్తీకాని లోటు 52 కోట్ల మేరకు మిగిలింది.

ఇప్పుడు ఈ కొద్ది నెలల వ్యవధిలోనే రైల్వే బడ్జెట్ లోటు సుమారు 400 కోట్ల వరకు పెరిగిందట. ఆశించిన ఆదాయం 96 కోట్లవరకు మొదటి మూడు నెలలలోనే తగ్గిపోవడం, రైల్వే సిబ్బంది సమ్మెవల్ల 60 కోట్లు నష్టం కావడం జరిగింది. మూడవ పే కమిషన్ సిఫారసుల ఫలితంగానేమి, సమ్మెకు ముందు సిబ్బందికి వాగ్దానం చేసిన రాయితీలవల్లనేమి అదనంగా 190కోట్ల రూపాయల అదనపు వ్యయం రైల్వేశాఖకు తగలనున్నది.

ఈ లోటును ఏ కొంతవరకైనా భర్తీచేసుకొనడానికి రైల్వేశాఖకు గల ఒకేమార్గం రవాణారేట్లను, ప్రయాణపు ఛార్జీలను పెంచడం. రానున్న సప్లిమెంటరీ బడ్జెట్‌లో ఏ మేరకు వీటిని పెంచనున్నారో తెలియదు. కాని, ఇటీవల జనరల్ సప్లిమెంటరీ బడ్జెట్‌లో 232 కోట్ల రూపాయలవరకు అదనపు పన్నులు విధించారు. కనుక, రైల్వే సప్లిమెంటరీ ప్రతిపాదనలు కూడా భారీగానే వుండవచ్చు. అవీ ఇవీ కలిసి ప్రజలపై చాలా భారమే పడబోతున్నది.

సరకుల రవాణాఛార్జీలను పెంచడంవల్ల ఆయా వస్తువుల ధరలు మరింతగా పెరుగుతాయి. ముత్తంపై ఈ సప్లిమెంటరీ బడ్జెట్లు ధరల పెరుగుదలకు, ద్రవ్యోల్బణానికే దారి తీస్తాయి. ఒకవంక ధరల పెరుగుదలను అరికట్టడానికి ప్రయత్నిస్తున్నామని చెబుతూ, మరొకవంక తామే ధరల పెరుగుదలకు తోడ్పడడం ప్రభుత్వానికి కొత్తకాదు. మొదటి నుంచి ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల లోపాలవల్లనే నేటి ఈ దుస్థితి సంభవించిందనడంలో అతిశయోక్తి లేదు.

దక్షిణ కొరియా అధ్యక్షుని హత్యకు ఏడాదిగా పథకం

టోక్యో, ఆగస్టు 17— దక్షిణ కొరియా అధ్యక్షుడు శ్రీ పార్క్ హత్యకు హంతకుడు సంవత్సరంగా ప్రణాళిక వేస్తున్నట్లు విన్న జపాన్ పోలీసులు తమగోస్న ఒక ఎత్తం పెల్లడించింది. ఇది చేతితో వ్రాయబడి వున్నది.

అయితే హంతకుని కాల్చాలకు అధ్యక్షుని భార్య శ్రీమతి పార్క్ చు హతులయింది.

హంతకుడు మూన్ సెక్యాంగ్‌కు చెందిన ఒకాకాలోని గృహంలో పోలీసులు ఎదు పిస్టలు గల ఈ పత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు

అతని గదినుంచి పోలీసులు ఒక పిస్టలును కూడా స్వాధీనం చేసుకున్నారు.

బెల్జియం రైలుప్రమాదంలో 20మంది మృతి

లటరీ (బెల్జియం) ఆగస్టు 17— మొన్న రాత్రి ఇక్కడ ఒక బ్రిడ్జి దాటుతుండగా, వ్యాగనొకటి రెండు ఒకటి పట్టాలుతప్పి ప్రమాదానికి లోనైంది. ఈ దుర్ఘటనలో సుమారు 20 మంది మరణించి వుంటారని పోలీసుల అంచనా. పలువురు గాయపడ్డారు.

'కొత్తరకం బల్బు'

న్యూఢిల్లీ, ఆగస్టు 17— ఒక కొత్తరకం ఎలక్ట్రిక్ బల్బును దేశీయంగ ఒకటి తయారుచేసింది అవసరాలకు అనుగుణంగా ఆ బల్బు వెలుగును పెంచుకొనడానికి, తగ్గించుకొనడానికి వీలైన విధంగా ఆ బల్బును తయారుచేశారు.

"పెరిమో సాకెట్ అనే దానిని బల్బులో అమర్చడంద్వారా బల్బు కాంతిని హెచ్చించుకొనడానికి, తగ్గించుకొనడానికి వీలుపడుతుందని ఉత్పత్తిదారులు పేర్కొన్నారు. దీని వల్ల వెలుగును 200 వాట్ల వరకు పెంచుకొనడానికి వీలున్నది.

ఇదివరకటి ప్రభుత్వాల చర్యలపై మంత్రుల సమాధానాలు

అసెంబ్లీలో సభ్యుని ఆక్షేపణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17— ఎనిమిది వారాలపాటు జరిగిన బడ్జెట్ సమావేశంలో నేడు చివరిరోజున, కాంగ్రెస్ సభ్యుడొకరు లేవనెత్తిన అంశంపై సభాపతి శ్రీ పి. వెంగళరెడ్డి తమ నిర్ణయాన్ని వచ్చే సమావేశానికి వాయిదా వేశారు.

కొన్ని కొన్ని శాఖలకు మంత్రులు, ముఖ్యమంత్రి కూడా తరచు ఇదివరకటి ప్రభుత్వాలను నిందించడం జరుగుతున్నదని, వారికేమి సంబంధం లేనట్లు వారి ప్రభుత్వాలు ఇదివరకు ఆ పని చేశాయని వారు చెబుతుంటారని కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి అన్నారు.

ప్రభుత్వం నిత్యం పాతుకుంటే వ్యవస్థ అవి. ఇప్పటి ప్రభుత్వం పాత ప్రభుత్వం తర్యలకు తమ బాధ్యతలేదని చెప్పడానికి వీలులేదనీ, ఈ విషయమై సభాపతి తీర్పు చెప్పాలని ఆయన కోరారు.

హరిజనులకు చెందిన భూమిని ఒక రాజకీయ బాధితునికి ఇవ్వడం 1969 లో జరిగినదని విద్యా మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు చెప్పినప్పుడు శ్రీ జైపాల్‌రెడ్డి ఈ అభ్యంతరం లేవనెత్తారు

భారత ఆహార సంస్థకు 22 కోట్లు నష్టం

న్యూఢిల్లీ, ఆగస్టు 17— పోరేజీ, రవాణా వస్తువులవల్ల నిలువు భారత ఆహార సంస్థకు 22 కోట్ల 24 లక్షల రూపాయల మేరకు నష్టం వాటిల్లింది.

స్టోరేజ్ వస్తువులవల్ల 7.91 కోట్ల రూపాయల రవాణా చేసుకుంటే కలిగిన నష్టాల వల్ల 11.09 కోట్లు నష్టం కలిగినట్లు తెలుస్తున్నది.

కోర్టులో సాక్షిగా హాజరు కావాలని నిక్సన్‌కు ఉత్తర్వు

వాషింగ్టన్, ఆగస్టు 17— వచ్చేనెలలో వాటర్‌గేట్ ఉదంతంపై జాన్ ఎల్. సిరికా పై జరిగిన విచారణలో సాక్ష్యం చెప్పేందుకు కోర్టుకు హాజరు కావలసిందిగా అమెరికా మాజీ అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్‌కు ఉత్తర్వులు వెలువడ్డాయి.

రాజీనామా అనంతరం నిక్సన్ నివసిస్తున్న కాలిఫోర్నియాలోని సాన్ క్లెమెంటేలో గల "అమ్మకి భవనానికి" ఈ ఉత్తర్వులు పంపారు. ఎల్. సిరికా లాయరు ఆంధ్రప్రదేశ్ హాల్ ఇచ్చే సాక్ష్యాన్ని నిక్సన్ వల్లా కోర్టులో ఇవ్వాలని కోర్టును కోరాడు.

ఎరిక్సన్ నిక్సన్‌కు గతంలో ముఖ్య సలహాదారులలో ఒకరు.

ఈ ఉత్తర్వులు నిక్సన్‌కు అందినదీ లేనిదీ ఇంకా తెలియలేదు. కోర్టు ఆమోదం పొందకుండానే, ఇలాంటి ఉత్తర్వులను ఒక వేళ లాయరు పంపవచ్చు. అయితే ఈ విషయమై సాక్షి కోర్టుకు అప్పీలు చేసుకోవచ్చు. కోర్టు ఈ ఉత్తర్వులను కొట్టివేసే అవకాశం వున్నది.

వాటర్‌గేట్ వ్యవహారంలో దర్యాప్తును నిరోధించినందుకు విచారణ జరపనున్న అరుగురిలో ఎల్రిచ్‌మన్ ఒకరు.

జుడిషియరీ కమిటీ నివేదికకు తుది రూపం

నిక్సన్ అభిశంసనపై ప్రతినిధుల సభ జుడిషియరీ కమిటీ తన తుది నివేదికలో నిక్సన్‌ను నేరస్థుడుగా పేర్కొన్నది. సాక్ష్యాన్ని వాతనం చేయడం, వ్యాయాన్ని నిరోధించడం చేశాడని కమిటీ తన నివేదికలో పేర్కొన్నది.

టేపులు నిక్సన్‌కు తిరిగి ఇవ్వడం జరగదు

నిక్సన్‌కు టేపులు తిరిగి ఇవ్వడం, వాటర్‌గేట్ వ్యవహారంలో కోర్టుల తీపులు పూర్తిగా పరిష్కారమయ్యేవరకు జరగదని ప్రెసిడెంటు ఫోర్డ్‌కు న్యాయ సలహాదారు పిలిప్ బుచెన్ చెప్పివేశారు.

నిక్సన్ రాజీనామాకు కారణమైన వాటికి మించి ఇంకా ఆశ్చర్యకరమైన అంశాలు టేపులలో వుండవచ్చునని అమెరికా పత్రికలు వ్రాస్తున్నాయి.

అమెరికన్ బార్ అసోసియేషన్ నిర్ణయం

హూస్టన్, ఆగస్టు 17— మాజీ అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్‌కు కోర్టులమంద రక్షణ కల్పించడాన్ని అమెరికన్ బార్ అసోసియేషన్ వ్యతిరేకించింది ఈ అసోసియేషన్‌కు సుమారు 180000 మంది సభ్యులుగల అసోసియేషన్ వార్షిక సదస్సులో దీన్ని ఈ నిర్ణయం గైకొన్నారు.

రాష్ట్రంలో గరిష్ఠ స్థాయిలో పన్నులబకాయిలవసూలు

—ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్ ఆగస్టు 17— ప్రతేకంగా చేపట్టిన ఉద్యమంవల్ల రాష్ట్రంలో ఈ సంవత్సరం గరిష్ఠస్థాయి పన్నుల బకాయిలు వసూలు అయినట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు చెప్పారు

శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో, ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని, ఎక్సయిజు పన్నులతోసహా వివిధ పన్నుల కింద బకాయి వున్న 70 కోట్లలోను 45 కోట్లు వసూలు చేయడం జరిగిందని, మిగతా మొత్తం వసూలుకు కూడా కృషిజరుగుతున్నదని ఆయన తెలియజేశారు.

అంతకుముందు శ్రీ వి. శ్రీకృష్ణ, శ్రీ వి. సత్యనారాయణ (సి. పి. ఐ) వేసిన ప్రశ్నలకు కార్మిక మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు సమాధానం చెబుతూ, ఎక్సయిజు పన్నుకింద 11 కోట్లు బకాయిలు వున్నాయనీ ఈ సంవత్సరం ఇందులో 1.45 కోట్లు వసూలు చేయడం జరిగిందని తెలియజేశారు.

దానిపై పన్నుల నుంచి అసంఖ్యాకంగా అనుమంద ప్రశ్నలు వచ్చాయి. బకాయిలు వున్నవారికి, పెద్ద కాంట్రాక్టర్లకే ఎక్సయిజు కాంట్రాక్టులు యిస్తున్నారని వారు అన్నారు.

కలుదుకాణాల కేటాయింపులో ఎటువంటి అక్రమాలు జరిగినా, పనిచేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి, కార్మికమంత్రి సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ దుకాణాల కేటాయింపులో సహకార సంఘాలకు ప్రాధాన్యమివ్వడం జరగుతుందని వారు చెప్పారు.

హరిజనుల భూమి రాజకీయ బాధితునికి కేటాయింపు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17— 17 హరిజన కుటుంబాలు సాగుచేసుకొని జీవిస్తున్న పది ఎకరాల పల్లపు భూమిని ఒక రాజకీయ బాధితుడికి కేటాయించడంలో గల అవకతవకలనుగురించి ప్రతిపక్ష సభ్యులు నేడు శాసనసభలో పట్టుపట్టగా, ఆ విషయాన్ని పునఃపరిశీలించడానికి విద్యా శాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు అంగీకరించారు.

ప్రకాశం జిల్లా, చీరాల తాలూకాలోని ఉప్పుకూడు గ్రామంలో 35 సంవత్సరాల నుంచి శ్రీ రాళ్ల సీతారాం, ఇంకా 16 మంది హరిజనులు హక్కు భుక్తంలో ఆ భూమి వున్నదని, దానికి వారు నేర్పాటు చేసుకొని అనుభవిస్తున్నారని మంత్రి శ్రీ కృష్ణారావు, శ్రీ శ్రీనివాసులురెడ్డి వేసిన ప్రశ్నకు సమాధానంలో తెలియచేశారు. ఆ భూమి 1944 నుంచి 1950 వరకు వారి ఆధీనంలో వున్నదనీ, 1950లో జిల్లా కలెక్టర్ ఆ భూమిని రాజకీయ బాధితుడైన శ్రీ వి. వెంకటస్వామ్యయ్య సాగుచేసుకొనడానికి అనుమతించారని మంత్రి పేర్కొన్నారు.

దాంతో ఆ హరిజనులు ప్రభుత్వానికి అప్పీలు చేసుకోగా, 1962 లో అయిదు ఎకరాలు రాజకీయ బాధితుడికి, 5.39 ఎకరాలు శాశ్వతంగా ప్రత్యేక కేసుగా హరిజనులకు ప్రభుత్వం కేటాయించింది

ఈ ఉత్తర్వులపై ఆ రాజకీయ బాధితుడు ప్రభుత్వానికి రిట్ పిటిషన్ పెట్టి, మొత్తం భూమిని తనకే పాక్షీకరించాలని పేర్కొన్నారు. హరిజనులు కూడా ఇంకో పిటిషన్ పెట్టారు

దానిపై మొత్తం వ్యవహారాన్ని ప్రభుత్వం తిరిగి పరిశీలించి ఆ భూమి మొత్తాన్ని తిరిగి రాజకీయ బాధితుడికి కేటాయించింది.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. శ్రీకృష్ణ వేసిన అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెబుతూ మంత్రి, రాజకీయ బాధితుడితో "రిటిగేషన్" తప్పించుకోడానికి ప్రభుత్వం ఆయనకు అనుకూలంగా ఉత్తర్వు చేసిందని చెప్పారు. అయితే, ప్రతిపక్ష సభ్యులు ఎటువంటి మినహాయింపు లేకుండా ఆ భూమిని హరిజనులకు, రాజకీయ బాధితుడికి సాధ్యమైతే పద్దెనాటు చేయడంలేదని కలెక్టర్ కొండానికి మంత్రి అంగీకరించారు.

రైలు దోపిడీ

బీహార్ షరీఫ్, ఆగస్టు 17— రైలులో ప్రయాణిస్తున్న ప్రయాణీకులు ఇందరిని తుపాకీ చూపెట్టి బెదరించి వారివద్దనున్న డబ్బును, నగలను మొత్తం ఒక దొంగల మూఠా దోచుకుంది. ఈ సంఘటన మొన్న మంగళవారం రాత్రి తూర్పు రైల్వేలో బిహియారీపూర్ - రాజ్‌గిర్ సెక్షన్ వద్ద జరిగింది

ముసుగులు ధరించిన దొంగలు అలాంగ్ గొలుసులాగి రైలు ఆపారు. ఇంజిన్ డ్రైవరును కిందకు దూకి చియపెట్టారు. మొత్తం ప్రయాణీకుల వందిరిని దోచుకుని వారిని యాత్ర.

రాష్ట్ర విద్యామంత్రిపై సభాహక్కుల తీర్మానం

కౌన్సిల్ ఛైర్మన్ నిర్ణయం వాయిదా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17— విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు పత్రికా విలేకరులపట్ల అనుచితంగా వ్యవహరించారని ఆరోపిస్తూ జనవరి నెలలో శ్రీ వి. రామారావు ప్రతిపాదించిన సభాహక్కుల తీర్మానంపై తన నిర్ణయాన్ని శాసనమండలి అధ్యక్షుడు శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య గత 14 వ తేదీన వాయిదా వేశారు.

ఇటీవల ప్రశ్నోత్తరాల సమయంలో వచ్చిన ఒక ప్రశ్నకు ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనెట్ సమావేశమై ఒక తీర్మానం చేసినట్లు మంత్రి చేసిన ప్రకటన సత్యదూరమని శ్రీ రామారావు ఆరోపిస్తూ అసలు సెనెట్ సమావేశమే జరగలేదనీ, ఎలాంటి తీర్మానాలు జరగలేదనీ తనవద్ద సమాచారం వుందని అన్నారు

సెనెట్ సమావేశమై చేసిన తీర్మానాలను విశ్వవిద్యాలయం అధికారులు తనకు పంపించారనీ, అందువల్ల ఆ ప్రకటన చేశాను, వాస్తవ విషయాలు మళ్లీకమక్కొంటాను, అని మంత్రి ఇచ్చిన వివరణ దృష్ట్యా సభాధ్యక్షుడు తన నిర్ణయాన్ని వాయిదా వేశారు.

ప్రాణంతీసిన దొంగతనం

బొంబాయి ఆగస్టు 17— ఎలక్ట్రిక్ మోటార్లు వుండే క్యాబిన్‌నుంచి పొగవస్తుండగా ఉర్తానుంచి వచ్చే శివారు రైలు ఒకటి నిన్న ఉదయం ఓకోరియా స్టేషన్ చేరుకున్నది.

క్యాబిన్ తెరిచిచూడగా దుస్తులు తగులబడుతూ ఒక వదిహేను సంవత్సరాల కుర్రవాడు కనిపించాడు క్యాబిన్‌లో కొన్ని రాగి వైర్లను దొంగిలించేందుకుగా సదుద్దేశంతో ఆగిరి ఇలా జరిగిన దుర్ఘటనని భావిస్తున్నారు. ఆ బాలుడికి అస్పత్రిలో చికిత్సలేగా అతను మరణించాడు.

దొంగనిల్వదారు

చిత్రకారుడు: శ్రీ డి. భాస్కరరావు

విజయవాడలో చిత్రకళా ప్రదర్శన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 17— స్థానిక సాంస్కృతిక సంస్థ "చైతన్య భారతి" ఆధ్వర్యాన మొన్న సాయంత్రం ఏలూరు రోడ్డులోని సోహన్ హాలులో హైదరాబాద్‌కు చెందిన అయిదుగురు ప్రముఖ చిత్రకారుల 30 పెయింటింగుల ప్రదర్శనకు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ ఏ. అర్. కరణరావు ప్రారంభోత్సవం చేశారు.

చిత్రకారులు శ్రీయుతులు సి. అర్. రాజు, పై. హనుమాన్ సూరి డి. భాస్కరరావు జి. బాబు, కె. ఎస్. రెడ్డి, అయిదుగురూ ఒకే అంశం తీసికొని ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా తమ చిత్రాలను రూపొందించారు.

నేటి భారతదేశపు వివిధ రంగాల పరిస్థితుల ఎత్తి చిత్రాలను కళాకారులు తమ చిత్రాలలో వారు ప్రతిభావంతంగా ప్రదర్శించారు.

"చైతన్య భారత" అధ్యక్షులు శ్రీ పెద్దిబోయిన సుబ్బారావయ్య చిత్రకారులను సత్కరించారు. పౌరులు, కళాపిపాసులు చిత్రాలను అనేకగా పరిశీలించడమేకాక, చిత్రకారులతో వాటి గురించి చర్చించారు.

ఇవి సెప్టెంబర్ అసిస్టెంట్ కమిషనరు శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం సహకారంతో అధ్యక్షత వహిస్తూ ఇలాంటి ప్రత్యేక తగలని తరగతి ప్రదర్శనను ఏర్పాటుచేసినందుకు "చైతన్య భారత" నిర్వాహకులను అభినందించారు.

"కళ" ఆవిష్కరణ

ఆకాశవాణి మాజీ డిప్యూటీ డైరెక్టరు జనరల్ శ్రీ ఎస్. ఎన్. మూర్తి "కళ" అనే సంపుటిని ఆవిష్కరిస్తూ తెలుగులో చిత్రకళకు ఎల్లలే లేవని పరిస్థితులలో "కళ" సంపుటిని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నందుకు భారత కళా ఎరిషత్తు"ను అభినందించారు

"కళ" ప్రచురణకర్తలు తరపున "భారత కళా ఎరిషత్" అధ్యక్షులు, హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ ప్రెస్ డిప్యూటీ డైరెక్టరు శ్రీ డి. వి. మణి ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నా "కళ"ను క్రమంగా వెలువరించగలమని హామీ ఇచ్చారు.

"చైతన్య భారత" సంయుక్త కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. ఎస్. ప్రకాశరావు వందన సమర్పణతో సభ ముగిసినది

ఈ చిత్రకళా ప్రదర్శన స్థానిక కళాకారులు మేధావులలో సహకార ప్రేమలలో కూడా అనేకమంది ప్రేరేపించినది

ఈ ప్రదర్శనను 18 వ తేదీ ఉదయం ఎనిమిది నుంచి 18 గంటల వరకు, రాయంత్రం నాలుగు నుంచి ఎనిమిదిగంటల వరకు ప్రజలు తిలకించవచ్చు.

పుస్తకాలు

పాంచజన్యం

శ్రీకృష్ణుని కరంలో పాంచజన్యం. ఆర్. ఎస్. ఎస్. గురూజీ ఉపదేశాలను, ఉపన్యాసాలను క్రోడీకరించి 532 పుటలతో ఇంగ్లీషులో ప్రకటించబడింది "పాంచజన్యం"

ఈ గ్రంథానికి పాంచజన్యం అనుట పొర్తక మైంది. 1925 లో రాష్ట్రీయ స్వయం సేవక సంఘాన్ని స్థాపించిన వారు డాక్టరు కేశవరావు బలిరామ్ హెడ్గేవార్. 1940 లో అయన పరిత్యజించిన తరువాత ఎర్ర సంఘ్ చాలక్ పదవిని అలంకరించిన వారు గురూజీగా ప్రసిద్ధిపొందిన శ్రీ మాధవ సదాశివ గోల్వాల్కర్.

ఈ ఉపన్యాసాలు జీవితాలు సంగ్రహంగా ఈ పుస్తకంలో చిత్రించబడ్డాయి. హిందూ సంస్కృతి అనుబంధాన్ని స్థూలంగా చెబుతుంది గ్రంథం—అని పరిచయ వాక్యం.

సమాజ హితం తప్ప మరొక ఆలోచనలేని శ్రీ గోల్వాల్కర్ సలుకలకన్న నేడు మనకు మార్గ దర్శనం చేయగలవి వీరిమాట లివి" అన్నారు ప్రకాశకులు - మనవిలో. సంఘానికి జాతియు సంస్కృతి ఆధారం, అది యావత్ జాతికి సరియైనదిగా వుంది. అభివ్యక్తిమ భారతీయ సమాజ వ్యవస్థనాన్ని ఈ గ్రంథంలో భావపరిపుష్టియం చక్కగా చిత్రిస్తుంది అని శ్రీ ఎం. ఎ. వెంకటరావు పరిచయంలో ప్రకటించారు.

ఈ గ్రంథం నాలుగు భాగాలుగా విడదీయబడింది. మొదటిభాగం మన ధ్యేయం. రెండవభాగం రాష్ట్రమూ సమస్యలు. మూడవభాగం సైతివాదికి రాసినవి. నాలుగవ భాగం వ్యక్తి నిర్మాణం ఒక్కొక్కభాగంలో ఎన్నెన్నో విషయాలున్నాయి ధర్మచైతన్యాన్ని. జాతి యోధేవనాన్ని ప్రబోధించే గ్రంథం పాంచజన్య శంఖధ్వనం!

శ్రీ గురూజీ రాష్ట్ర ధర్మ ప్రబోధం. అంగ్లమూలం: బంచ్ ఆఫ్ థాట్స్ శ్రీ విక్రమ ప్రకాశన్-బెంగుళూరు. అంధ్రానువాదం: శ్రీ కొత్తపల్లి పురుషోత్తమ ప్రసాదరావు. ప్రచురణ కర్తలు ప్రచురణ. రామమందిరం వీధి. జయవాడ-2. (620002) వెల: పదహారు రూపాయలు.

—పి. శి. రా.

జనవాక్యం

లిఫ్ట్ ఇరిగేషన్ భూముల రైతుల ఇబ్బందులు

నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ, హుజూర్‌నగర్, సూర్యాపేట తాలూకాలలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఎడమ వైపున దాదాపు 18 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు ప్రజల డబ్బుతో ప్రారంభంచబడినవి ఏటివల్ల దాదాపు 40 వేల ఎకరాలకు సాగరి నీరు అందుతుంది ఈ పథకాలకు ఎ.ఆర్.సి. హైదరాబాద్ ప్రైవేట్ బ్యాంకులద్వారా ఋణ సహాయం లభిస్తుంది.

ఈ పథకాలు పూర్తికావడానికి మూడుకోట్ల రూపాయల మొత్తం అవసరమై వున్నది ఈ సందర్భంగా ప్రభుత్వం తన దాటాకింద కోటి రూపాయలు చల్లించింది. ఇంకా చెల్లించవలసి వున్నది. ముగిశా రెండు కోట్ల రూపాయల మొత్తం అయితే పూర్తి రైతులు భరించవలసి వుంటుంది. వారిలో కొందరు తమ 15 వేల ఎకరాల భూములను బ్యాంకులకు తనఖా పెట్టి డబ్బు తెచ్చారు.

ఇంకా 25వేల ఎకరాలకు చెందిన రైతులు భూములను తనఖా పెడవలసి వున్నది. ఈ కారణాన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల అమలుకు కార్యక్రమం పూర్తికాకుండా మధ్యలోనే నిలిచిపోయింది ఈ కార్యక్రమం పూర్తికావడానికి కొన్ని లక్షల రూపాయలను రైతులు సొసైటీల ద్వారా సమకూర్చవలసి వున్నది. రైతులు బ్యాంకుల నుంచి తెచ్చిన ఋణ మొత్తాలు ఇంతవరకు జరిగిన పనులకు సరిపోయింది.

మిగతా రైతులు సొసైటీలను రద్దుచేసిన కారణ మిగతా పనులు పూర్తికావు. దీనివల్ల సొసైటీ ఎకౌంటు నిలిచిపోయే ప్రమాదం ముందుకొస్తుంది దీనికి ప్రభుత్వం గత నెల ఒకటవ తేదీ నుంచి లక్షకోటరేటిని సొసైటీలకు, భూమితనఖా బ్యాంకులకు గ్రామ పరగణ సంఘాలకు కల్పించిన స్టాంపుడ్యూటి మినహాయింపు సౌకర్యాన్ని ఎత్తివేస్తున్నట్లు ఒక ఉత్తర్వు జారీచేసింది.

ఈ ఉత్తరువులో ఇక ఇరిగేషన్ భూములకు తనఖాపెట్టే పనుపే లేకుండా పోయింది. ఇంకా 25 వేల ఎకరాల భూములు సొసైటీలు జప్తు అయితేనేగాని పెట్టలేకోన్న లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల పనులు పూర్తికావడానికి ఆ భూములకు పాగర్ జలాలు సరఫరా కావడానికి వీలు కలుగుతుంది.

ఇప్పటికే ఈ తాలూకాల రైతులు అనావృష్టివల్ల అష్ట కష్టాలకు లోనవుతున్నారు. పెక్కుమంది పెదరికంలో తుద్వాధకు గురికావడం జరుగుతున్నది ఈ ఇరిగేషన్ పథకాలు వారికి కొంత మన నిమిత్తిస్తాయి. పనులన్నిటిని అందచేస్తున్న ఈ తరుణంలో ప్రభుత్వం సొసైటీలకు సౌకర్యం ఎత్తివేస్తూ జారీచేసిన ఉత్తర్వు వారిని క్రుంగదీస్తున్నది

నల్లగొండ జిల్లాలోని ఈ మూడుతాలూకాల ప్రజలు, ముఖ్యంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పరిష్కరించడానికి సత్వరం ఉత్తర్వులు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ అరవింద్ లేబర్ కంటాక్టు కోఆపరేటివ్ సొసైటీ ప్రతినిధి, గడ్డిపల్లి, నల్లగొండ జిల్లా

ఏడవ తరగతి విద్యార్థుల పరీక్షా ఫలితాలలో జాప్యం

కడపటి మార్పులో జరిపిన ఏడవ తరగతి కామన్ పరీక్షలకు ఆరోగ్య కారణాల వల్ల హాజరు కాని విద్యార్థులకు గత నెలలో పరీక్షలను జరిపారు. పరీక్ష ఫలితాలను ఇంతవరకు ప్రకటించలేదు. విద్యార్థులు తిరిగి ఏడవ తరగతి కామన్‌కు హాజరు కావలసిన పరిస్థితి ఏర్పడినది.

ప్రస్తుతం కాంపెటెంట్ పరీక్షలుకూడా జరుగుతున్నాయి. ఏడవ తరగతి తనఖాలలో ఎనిమిదవ తరగతి తుదవలెనో తెలియక విద్యార్థులకు సందిగ్ధత ఏర్పడినది.

విద్యాశాఖవారు ఈ విషయాన్ని పరిశీలించి వెంటనే పరీక్ష ఫలితాలను ప్రకటించవలసినదిగా కోరుతున్నాను.

[illegible]

ముమ్మరంగా పోలింగ్

(1 వ పేజి తరువాయి)

కూడా ఇక్కడ అసెంబ్లీ సభ్యులతో కలసి ఓటు చేశారు. మొత్తం అసెంబ్లీ 68 స్థానాలు వుండగా ఒక స్థానం ఖాళీగావుంది.

జైపూర్‌లో

జైపూర్, ఆగస్టు 17— రాజస్థాన్ అసెంబ్లీలోని 184 మంది సభ్యులలో 177 మంది నేడు రాష్ట్రపతి ఎన్నికలో ఓటు చేశారు. అనారోగ్యం వలన కొందరు మాత్రమే నిమ్మ పక్షం ఓటింగ్‌లో పాల్గొనలేదు. మరి ఇద్దరు శ్రీ లక్ష్మణ్‌సింగ్ (స్వతంత్ర), శ్రీ మాన్‌సింగ్ (ఇండి) కూడా ఓటు చేయలేదు. ముఖ్యమంత్రితో సహా కాంగ్రెసు సభ్యులందరూ ఓటుచేశారు.

మేఘాలయ

షిలాంగ్, ఆగస్టు 17— మేఘాలయ అసెంబ్లీ సభ్యులలో 55 మంది నేడు రాష్ట్రపతి ఎన్నిక సందర్భంలో ఓటుచేశారు.

అధికార పక్షమైన అఖిలపక్ష గిరిజన కాయకుల పక్షం చెందిన 39 మంది సభ్యులలో నల్గురు ఓటు చేయలేదు.

ఉత్తర ప్రదేశ్

లక్నో, ఆగస్టు 17— రాష్ట్రపతి ఎన్నిక సందర్భంలో నేడు జరిగిన పోలింగ్‌తో ఉత్తరప్రదేశ్‌లోని 425 మంది అసెంబ్లీ సభ్యులలో 402 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు.

18 మంది కమ్యూనిస్టు సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

కమ్యూనిస్టు సభ్యులతోపాటు శ్రీ రణధీర్‌సింగ్ (ఎస్. ఎస్. పి.) శ్రీ మహమ్మద్ అయూబ్ (ముస్లిం), శ్రీ ధర్మరామ్ (బి. కె. డి), శ్రీ అరిజ్ దాస్, శ్రీ ధర్మపాల్‌సింగ్ (జనసంఘ్) కూడా ఓటుచేయలేదు.

అస్వస్థులై వున్న శ్రీ ముదుక్ అలీ (కాంగ్రెసు) ఢిల్లీలో ఓటుచేయవలసివుంది. కాగా ప్రస్తుతం ఢిల్లీలో వున్న శ్రీమతి ఇందు మోహన్ (కాంగ్రెసు) ఓటుచేయలేదు.

పోలైన మొత్తం 216 మంది కాంగ్రెసు సభ్యులలో 214 మంది ఓటు చేశారు. నలుగురు ఇండి పెండెంట్లు కూడా ఓటు చేశారు.

మధ్యప్రదేశ్ శాసనసభ్యుని మరణం

ఝాబుగ్గా, మధ్యప్రదేశ్ శాసనసభ సభ్యుడు శ్రీ ఎం. మోహన్‌లాల్ అస్వస్థులైనట్లు అధికార సమాచారంద్వారా తెలుస్తున్నది.

రాజ్యసభ సభ్యుని మొదటి ప్రాధాన్యత శ్రీ యశ్‌పాల్‌కపూర్ ఓటుచేశారు.

పార్లమెంటు హౌస్‌లో ఓటు చేయడానికి అనుమతి పొందిన నల్గురు కాపల సభ్యులలో ఇద్దరు ఓటుచేశారు

మొదటి 30 నిమిషాలలో 210 ఓట్లు పోలయ్యాయి. వారిలో కేంద్ర మంత్రులు శ్రీయుతులు డి. పి. దార్, రాజబహదూర్, డి. కె. కాటన్, బ్రహ్మానందరెడ్డి, ఎ. పి. షిండే వున్నారు.

సదస్సు విరమణ చేస్తున్న రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి కుమారుడు శ్రీ శంకరగిరి, శ్రీ తంబశేఖరి, డాక్టర్ కె. ఎల్. రావు, శ్రీ ఎస్. జి. గోర్ స్వీకృతులు తమ ఓట్లు వేశారు.

కర్ణాటక

బెంగళూరు, ఆగస్టు 17— నేడిక్కడ జరిగిన రాష్ట్రపతి ఎన్నిక పోలింగ్‌లో నలుగురు ఎం. పి. లు, 210 మంది అసెంబ్లీ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

పి. పి. ఐ కి చెందిన ముగ్గురు, స్వతంత్ర కాంగ్రెస్ సభ్యుడు కలసి ఓటు చేయలేదు. 217 మంది సభ్యులుగల అసెంబ్లీలో ఒక స్థానం ఖాళీగా వుంది. ఇప్పటికి ఓటు హక్కు లేదు.

బ్యాలట్ పెట్టెలు రేపు విమానంలో ఢిల్లీకి తీసుకువెళతారు.

మహారాష్ట్ర

బొంబాయి, ఆగస్టు 17— మహారాష్ట్ర అసెంబ్లీకి చెందిన 262 మంది, ముగ్గురు ఎం. పి. లు నేడిక్కడి రాష్ట్రపతి ఎన్నికలో ఓటు చేశారు.

కాంగ్రెస్ సభ్యులు మొత్తం 231 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. వారిలో ఏడుగురు లోకసభ సమావేశాలకు అధ్యక్షులుగా వెళ్లిన 11 మంది మాత్రమే ఓటుచేశారు. వీరంతా తిరుగుబాటు కాంగ్రెసువారు. వీరందరు కూడా శ్రీ వసంతదేశాయికు ఓటు చేసినట్లు తెలిసింది.

నవ్వెంబరులో 18 మంది స్వతంత్ర సభ్యులు కూడా ఓటుచేశారు. అక్కడ ఇటీవల జరిగిన అల్లరులో తీవ్రంగా గాయాలు తగిలిన కాంగ్రెసు సభ్యుడు శ్రీ విలాస్ సాంతే స్ట్రెచర్‌పై వచ్చి ఓటుచేశారు.

ఒరిస్సా

భువనేశ్వరి, ఆగస్టు 17— ఒరిస్సా అసెంబ్లీలో 147 మంది సభ్యులకు గాను 138 మంది ఓటు వినియోగించుకున్నారు. ఒక స్వతంత్ర సభ్యుడు కూడా ఇక్కడి ఓటు చేశాడు.

ఎనుగురు సభ్యులుగల పి. పి. ఐ. గ్రూప్ ఓటింగ్‌లో పాల్గొనలేదు.

ఓటు చెయ్యని ఇరువురి ప్రతి పక్షానికి చెందిన శ్రీ ప్రహ్లాద్ మల్లిక్ వరహాల్ దీక్ష చేస్తున్నందున ఓటు చేయలేదు మరొకరు జార్ఖండ్ పార్టీకి చెందిన సభ్యుడు

బీహార్

పాట్నా, ఆగస్టు 17— బీహార్ అసెంబ్లీకి చెందిన 245 మంది, ఇద్దరు ఎం. పి. లు నేడిక్కడ రాష్ట్రపతి ఎన్నికలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఓటింగ్‌ను బహిష్కరించిన మిగిలిన ఆరుగురు పి. సి. బి. సభ్యులు ఓటింగ్ మధ్యాహ్నం 2.50 కి పూర్తయింది

బీహార్ అసెంబ్లీ సభ్యులు 319. వారిలో ఒకరు నామినేట్ సభ్యుడు అనారోగ్యం వలన సభ్యులు మరణించారు 31 మంది అసెంబ్లీ సభ్యులకు రాజీనామా చేశారు 35 మంది సి. పి. ఐ. సభ్యులు. ఇద్దరు హిందూస్తాన్ శోషిత్‌దళ్ సభ్యులు ఓటు చేయలేదు.

పశ్చిమ బెంగాల్‌లో

కలకత్తా, ఆగస్టు 17— పశ్చిమబెంగాల్ అసెంబ్లీలో 280 మంది సభ్యులకు గాను 226 మంది నేడు రాష్ట్రపతి ఎన్నికలో ఓటుహక్కు వినియోగించుకున్నారు.

ముఖ్యప్రతిపక్షానికి చెందిన పార్లమెంటు సభ్యుడు శ్రీ రామ్‌నాథ్ గోయెంకా కూడా ఇక్కడ ఓటుచేసినట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసరు తెలియజేశారు.

216 మంది కాంగ్రెస్ సభ్యులుగాను ముగ్గురు మాత్రం ఓటు చేయలేదు.

మణిపూర్

ఇంఫాల్, ఆగస్టు 17— 60 మంది సభ్యులు గల మణిపూర్ అసెంబ్లీలో నేడు 54 మంది సభ్యులు రాష్ట్రపతి ఎన్నికలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

పంజాబ్

చండీఘర్, ఆగస్టు 17— పంజాబ్ అసెంబ్లీలో 104 మంది సభ్యులకు గాను 14 మంది మినహా మిగిలిన అందరూ నేడు రాష్ట్రపతి ఎన్నికలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఓటు వేయనివారిలో ఒకరైన కాంగ్రెసు సభ్యుడు శ్రీ సుధీర్ సింగ్ ఆజాద్ విదేశాలలో వున్నారు మరొక సభ్యుడు అకాలీదళ్‌కు చెందిన శ్రీ జాగీర్‌సింగ్ విస్తృత ఆలోచనతో వున్నారు.

"గదంలో అనుకోకుండా దృష్టిలో వుంచుకుంటే వారిని ప్రణాళికలో కొన్ని పథకాలు మిగిలిపోవచ్చునని, దాటిని అందించిన ప్రణాళికలో చేపట్టవలసిరావచ్చని" అకాలీ యేతర అభ్యర్థులు శ్రీ ప్రదీప్‌నారంగ్ వ్యాఖ్యానించారు.

చెరకు రైతులు, పరిశ్రమ మధ్య పరస్పర సహకారం వుండాలని, పొంకేతిక విస్తరణలు తడితర అన్ని పొరపాట్లు వుండగా, సంబంధాన్ని పరిశ్రమ తన ఇష్టందులు నేడు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో సైనిక దళాలు, పోలీసులు సమర్పించిన గౌరవాభి వందనాన్ని స్వీకరిస్తున్న ప్రధాని ఇందిరా గాంధి

చక్కెర ఫ్యాక్టరీల యజమానులకు శ్రీ సి. సుబ్రహ్మణ్యం హెచ్చరిక

ప్రణాళికా లక్ష్యాలను నెరవేర్చకపోతే ప్రభుత్వం తన వైఖరిని పునఃపరిశీలించగలదని స్పష్టీకరణ

న్యూఢిల్లి, ఆగస్టు 16— అయిదవ ప్రణాళికలో 57 లక్షల టన్నుల పంచదార ఉత్పత్తి పొందడంవల్ల పంచదార పరిశ్రమ తన వైఖరిని మార్చుకొని వసూలు అవకాశాలపైనకు ప్రభుత్వం తన విధానాన్ని పునః పరిశీలించవలసి వుంటుందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు హెచ్చరించారు.

ఇండియన్ సుగర్ మిల్స్ అసోసియేషన్ 41 వ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ అసోసియేషన్ అధ్యక్షుని వ్యాఖ్యలకు ఆగ్రహం వ్యక్తం చేశారు.

"గతంలో అనుకోకుండా దృష్టిలో వుంచుకుంటే వారిని ప్రణాళికలో కొన్ని పథకాలు మిగిలిపోవచ్చునని, దాటిని అయిదవ ప్రణాళికలో చేపట్టవలసిరావచ్చని" అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ప్రదీప్‌నారంగ్ వ్యాఖ్యానించారు.

చెరకు రైతులు, పరిశ్రమ మధ్య పరస్పర సహకారం వుండాలని, పొంకేతిక విస్తరణలు తడితర అన్ని పొరపాట్లు వుండగా, సంబంధాన్ని పరిశ్రమ తన ఇష్టందులు నేడు కొన్నిచ్చి ఏ దుకు లక్ష్యాన్ని సాధించలేదని శ్రీ సుబ్రహ్మణ్యం వ్యక్తంచేశారు.

పంచదార పరిశ్రమ పరస్పర సహకార మార్గంలో పురోభివృద్ధి చెందాలంటే గ్రామీణ రైతులు పరిణామాలలో పరిస్థితులను తమ చేతులలో తీసుకోవడానికి ప్రయత్నించకూడదని" శ్రీ సుబ్రహ్మణ్యం ఉద్బోధించారు.

పంచదార ఉత్పత్తిదారులు, చెరకు రైతులతో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రక్షణ దళాల వేతనాలు

మంత్రి శ్రీ శుక్లా వివరణ

న్యూఢిల్లి, ఆగస్టు 16— సైనిక దళాల వేతనాలపై పే కమిషన్ చేసిన సిఫార్సులపై ప్రభుత్వం తుది నిర్ణయం గైకొనవలసివున్నదని రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా నేడు రాజ్యసభలో చెప్పారు. ఉద్యోగులకు అనుకూలంగా పెన్షన్ మార్పులు జరిగాయని ఆయన చెప్పారు. 1973 జనవరి ఒకటి నుండి ఇవి అమలులోకి వస్తాయని ఆయన తెలియజేశారు.

కొత్త వేతనాలు సైనిక దళాలకు పూర్తి సంతృప్తిని కలిగించగలవని ఆయన హామీ యిచ్చారు.

బోనస్ చెల్లింపుల స్తంభన యోచన లేదు

పారిశ్రామిక సంస్థలు బోనస్ చెల్లింపులను స్తంభింపజేసే యోచనలేదని ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోకసభలో వెల్లడించారు.

ఇలాంటి చర్య గైకొన్నట్లయితే, పెద్ద సంఖ్యలో కార్మికులు ఆదాయాలలో లోటు సంభవం కాగలదని ప్రజలకు తెలుపుతామని ఆయన అన్నారు. అయితే అనవసర బోనస్ చెల్లింపులు, విస్తృత డివిడెండ్ ఉత్తర్వులు రద్దు గలవని శ్రీ చవాన్ స్పష్టం చేశారు.

ఉపాధి పన్ను

ఆదాయవృద్ధికి పన్నులు పేరొందించే విధి తం ఎంప్లాయ్‌మెంట్ టాక్స్, లేక ఎంప్లాయ్‌మెంట్ పర్యాప్తి విధించాలన్న సూచన ప్రతుత్వానికి అందిందని. వార్షిక బడ్జెట్ తయారీ సమయంలో ఆ సూచనను పరిశీలించగలమని ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ చెప్పారు.

ఇండియన్ బ్యాంకుల విదేశీ బ్రాంచీలలో డిపాజిట్లు 67 శాతం, అడ్వాన్సులు 100 శాతం పెరిగినట్లు రిజర్వ్ బ్యాంకు తెలిపినట్లు శ్రీ చవాన్ సమాధానంగా చెప్పారు.

నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంకు సమ్మెలు ఎగవేసిందన్న ఆరోపణను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ చెప్పారు.

డివిడెండ్లపై ఆంక్షలు విధిస్తూ ఆర్డినెన్సుస్థానే బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లి, ఆగస్టు 16— కొన్ని కంపెనీలు డివిడెండ్లు చెల్లించడంపై కాస్కాలికంగా ఆంక్షలు విధిస్తూ రాష్ట్రపతి జారీచేసిన ఆర్డినెన్సులను ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోకసభలో సమర్పించారు.

ఆర్డినెన్సులు జారీచేయవలసి వచ్చిన పరిస్థితులపై ఆయన ఒక ప్రకటన చేస్తూ, ఆర్థిక సంక్షోభం వున్న ప్రస్తుత పరిస్థితిలో కంపెనీలు డివిడెండు అధికంగా ఇవ్వడం వల్ల ద్రవ్య చెలామణి పై విపరీత ప్రభావం వుంటుందని, దానివల్ల ద్రవ్యోల్బణం మరింత అధికం కాగలదని వివరించారు.

ద్రవ్యోల్బణం వల్ల ధరలు అదుపుచేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో ఈ ఆర్డినెన్సు ఒకటని ఆయన అన్నారు.

ఆర్డినెన్స్ స్థానంలో బిల్లును శ్రీ చవాన్ ప్రవేశపెట్టారు.

బిల్లు రాకుండా చేయడానికి ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా ప్రయత్నించారు. అయితే డిప్యూటీ స్పీకర్ శ్రీ జి. వి. స్వామి వారి అభ్యంతరాలను త్రోసిపుచ్చారు.

విద్యుచ్ఛక్తి ఉద్యోగుల నాయకుని నిరాహారదీక్ష విరమణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 16— ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్యోగుల కార్యాచరణ కమిటీ, తమ ఉద్యోగుల సంఘాల కార్యాచరణ కమిటీ కన్వీనర్ శ్రీ ఎస్. వల్లపరెడ్డి నిరాహారదీక్ష విరమించాలని ఆదేశించింది.

ఉద్యోగుల కోర్కెలు అంశాలు జరపాలని కోరుతూ శ్రీ రెడ్డి తన వెంట ఎనిమిదవ రోజు నుంచి నిరాహార దీక్ష చేస్తున్నారు.

బోర్డు చైర్మన్ శ్రీ వర లాలారావుతో చర్చల అనంతరం కార్యాచరణ కమిటి పై నిర్ణయం తీసుకున్నది.

శ్రీ లాలారావు చైర్మన్‌గా ఏర్పడ్డ కార్యాచరణకమిటి ముందు గురువారం శ్రీ శ్రీ రెడ్డిని కలుసుకున్నారు.

సంగ్రహ వార్తలు

ఢాకాకు ఎయిర్ ఇండియా సర్వీసులు

న్యూఢిల్లి, ఆగస్టు— 17— ఢాకా, కలకత్తాలకు వారానికి 30 సర్వీసులు నడపగల సర్వీసులకు హక్కు ఎయిర్ ఇండియా ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థలకు లభించి వున్నది. రెండు దేశాల నడుమ జరిగిన ఈ ఒప్పందాన్ని రెండు ప్రజాస్వామ్య ఆమోదం నిమిత్తం సమర్పించనున్నారు.

వ్యవసాయ కూలీల స్థితి

న్యూఢిల్లి, ఆగస్టు 17— వ్యవసాయ కూలీల సమస్యలపై ఆందోళన వ్యక్తం చేసే వారి ఎరిస్థితి మెరుగుపరచడానికి కర్యక్రమం ఏర్పాటు చేయవలసి కాంగ్రెసు ప్రతినిధి సభ్యులు సూచించారు.

అండమాన్ దీవుల పేరు మార్పుకు బిల్లు

న్యూఢిల్లి, ఆగస్టు 17— అండమాన్, నికోబార్ దీవుల పేర్లను షహీద్, స్వరాజ్ దీవులుగా మార్చాలని ఒక సభ్యుడు ప్రతిపాదించిన బిల్లుకు విస్తృత దాన్యవాదాలు లభించాయి.

గోధుమ కొనుగోలు

న్యూఢిల్లి, ఆగస్టు 17— అధ్యక్షుడు వరాహగిరి యూనోసియన్ దేశాలనుంచి గోధుమ కొనుగోలు చేసే అవకాశాలను గురించి పరిశీలిస్తున్నది.

సుహార్తోకు శుభాకాంక్షలు

న్యూఢిల్లి, ఆగస్టు 17— ఇండోనేసియా స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ఇండోనేసియా అధ్యక్షుడు సుహార్తోకు, విదేశాంగ మంత్రి అదిమ సూరిలకు శుభాకాంక్షల సందేశాలు పంపారు.

కృత్రిమ వర్షం

న్యూఢిల్లి, ఆగస్టు 17— కృత్రిమ వర్షం కోసం ప్రయోగాలు పూనా సమీపంలోను ఉత్తరప్రదేశ్‌లోని రిహాండ్ ఎరిహాకి ప్రదేశాలలోను నిర్వహిస్తున్నట్టు బూరిజం సహాయ మంత్రి శ్రీమతి సరోజినీ మహిషి లోకసభలో తెలియచేశారు.

అత్యవసర ఔషధాల కొరత

న్యూఢిల్లి, ఆగస్టు 17— దేశంలో అత్యవసర ఔషధాల కొరతపై వచ్చే వారం ప్రత్యేక చర్చ జరపాలని నిన్న లోకసభలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. పి. ఉన్నికృష్ణన్ కోరారు.

బంగ్లా మంత్రికి త్రుటిలో తప్పిన గండం

ఢాకా, ఆగస్టు 17— బంగ్లా మంత్రి శ్రీ పజీలుర్ రహ్మాన్ దార్, అకాలికి గురై అర్జెంటింగ్ పెట్రోలు శ్రీ అబ్దుల్ రహ్మాన్ వరద బాధిత ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రయాణిస్తుండగా అది పడిలో తడబడిందులై పోయింది. అయితే వారిద్దరూ ప్రక్కనే మరొక బోటులో వెళ్తున్న పెట్రోలు పట్టుకుని రక్షించారు.

గార్నియా దీవిలో అమెరికా నౌకా స్థావరం ఏర్పాటు

త్వరపడి అనుమతించబోమని బ్రిటన్ హామీనిచ్చినట్టు లోకసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లి, ఆగస్టు 16— హిందూ మహాసముద్రంలో డిగో గార్సియా దీవిలో నౌకా స్థావరం ఏర్పాటుకు అమెరికాకు తమ మద్దతివ్వడంలో తాము తొందరపడి ఎట్టి నిర్ణయం గైకొనబోమని బ్రిటన్ ఇండియాకు హామీ ఇచ్చినట్టు విదేశాంగ శాఖ సహాయ మంత్రి శ్రీ సురేంద్రపాల్‌సింగ్ నేడు లోకసభలో చెప్పారు.

ఈ విషయంలో ఒక నిర్ణయం గైకొనడానికి ముందు అభిప్రాయాలు, కావలసిన సమాచారం సంపాదించడానికి తీసుకొనవలసినదంతా బ్రిటన్ హామీ ఇచ్చినట్టు ఆయన చెప్పారు.

ఈ విషయంలో ఇండియా పూర్తి విజయం సాధించినట్టు తాము చెప్పకూడదనుకుంటే, గార్నియాలో అమెరికా నౌకా స్థావరం నిర్మాణానికి అనుమతించడానికి బ్రిటన్ మొగ్గుచూపుతున్నదని శ్రీ సింగ్ చెప్పారు.

హిందూ మహాసముద్ర ప్రాంతం శాంతి మండలంగా కొనసాగడానికి, అగ్రరాజ్యాల సైన్యస్పర్థలను అరికట్టడానికి ఇండియా తన కృషి కొనసాగించగలదని ఆయన చెప్పారు.

హిందూమహాసముద్ర ప్రాంతం సమస్య ఇండియాకు మాత్రమేగాక పెక్కు దేశాలకు ఆందోళనకరమని శ్రీ సురేంద్ర పాల్‌సింగ్ చెప్పారు.

పోలీసు కాల్పులలో విద్యార్థి మృతి

పాట్నా, ఆగస్టు 16— బేగుసరాయ్ సమీపంలోని సబ్‌హార్‌వద్ద దౌర్జన్యవూరుతున్న విద్యార్థి, యువకుల గుంపుపై పోలీసులు నేడు కాల్పులు జరపగా ఒక విద్యార్థి మరణించినట్టు ఇక్కడకు అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

అక్కడ జరుగుతున్న పరిణామాలు భంగం కలిగించాలని గుంపు అక్కడ చేరిందని తెలుస్తున్నది.

విజయవాడలో చండ్ర రాజేశ్వరరావుకు ఘన సన్మానం

"ఆర్డర్ ఆఫ్ లెనిన్" బిరుదు పొందిన సందర్భంగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 16— భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చండ్ర రాజేశ్వరరావుకు సోవియెట్‌కు చెందిన అత్యున్నతమైన "ఆర్డర్ ఆఫ్ లెనిన్" అవార్డు లభించిన సందర్భంగా సంధ్య వర్షాలు ఆయనను వేదికపై ఘనంగా సన్మానించాయి.

వెదిండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగిన సన్మాన సభకు పట్టణ ప్రముఖులేగాక, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరైనారు. శ్రీ రావును అభినందించారు.

సభకు శ్రీ తమ్మిన పోరాజు అధ్యక్షత వహించారు.

తనకు జరిగిన సన్మానానికి శ్రీ రాజేశ్వరరావు ఉద్వేగభరిత సమాధానమిస్తూ, తనకు లభించిన ఈ అవార్డు, దేశంలోని ప్రతి సీ. పి. ఐ. సభ్యునికి ప్రజలకు లభించినదేనని అన్నారు. మారుతున్న పరిస్థితి ప్రజలందరి అవసరమని ఆయన ఉద్ఘాటించారు. దీని కొరకు వామపక్ష వాదులు, ప్రజాస్వామ్య శక్తులు పీడిత ప్రజల సమోద్ధరణకు నడుచేసేవారందరూ ఎకమై ఒకే వేదికద్వారా కృషిచేయాలన్నారు.

వార్టీచీలకవల్ల దేశంలో అభివృద్ధియోగ్య మాలు అవుతాయని అయన అన్నారు. పెట్టుబడిదారి శక్తుల నుంచి పీడిత ప్రజలకు స్వేచ్ఛ కల్పించడమే ప్రజల కమ్యూనిస్టు ఉద్యమం లక్ష్యం అని ఆయన ఉద్ఘాటించారు.

ఆగ్నేయాసియాలో ఆర్డర్ ఆఫ్ లెనిన్ బహుమతి పొందిన ఇద్దరిలో శ్రీ రాజేశ్వరరావు ఒకరు. మొదటివారు శ్రీ హోచిమిన్.

శ్రీ రావుకు వివిధ సంఘాలవారు పూలమాలలువేసి సన్మానపత్రం శ్రీ రాజేశ్వరరావు పేరిట ప్రస్తుతించారు.

శ్రీ గిరి గౌరవార్థం ప్రత్యేక తపాలాబిళ్ళ

న్యూఢిల్లి, ఆగస్టు 17— రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి గౌరవార్థం తపాలా శాఖ ఈ నెల 24 న ప్రత్యేక తపాలాబిళ్ళ విడుదల చేస్తున్నది. దీనిలోని 25 పైసల.

రాష్ట్రం నుంచి విదేశాలకు బాలబాలికల తరలింపు

హైదరాబాద్, ఆగస్టు 16— విదేశీయులు రాష్ట్రంలోని పిల్లల దత్తత అక్రమంగా తీసుకొనిపోకుండా వారి దేశాలలో శిక్షణ మరియు ఇస్తున్నామన్న ఆరోపణలపై విశాఖపట్నం పోలీసు అధికారులు పంపిన నోటీసు ఆధారంగా ఆ పిల్లలను తరలించకుండా నిలిపివేయడం జరిగిందని రాష్ట్ర మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి వాయిదా తీర్మానానికి సమాధానమిస్తూ లోకసభలో తెలిపారు.

పరదేశాలకు అమెరికాకు చెందిన మిస్ ఈస్టర్ లిడ్ అనే మహిళ గత మార్చి 16 వ తేదీన జిల్లా సెషన్స్ జడ్జికి, ముగ్గురు పిల్లలను దత్తత తీసుకొని అమె అమెరికాకు రాయిస్తుండగా పిల్లలను తరలించే ప్రయత్నాన్ని నిలిపివేయడమైనదని మంత్రి తెలిపారు.

పోలీసు అధికారులు ఎంతసేపు అక్కడి నుంచి అదిలించేముందు పురోద్యానాలు జరిపిందాలి అని శ్రీ జూపూడి యజ్ఞనారాయణ, శ్రీ కె. కోటయ్య కోరినమీదట మంత్రి అంగీకరించారు.

గుంటూరు జిల్లాలోని రేపల్లెలో ఆయు లక్షిత యూనాలతో ఆయుర్వేద భవనాలు నిర్మించాలని 1 80,178 రూపాయల ఖర్చుతో ప్రతిపాదించిన వాటిలో పనులను 25 సంవత్సరాలు పెంచాలని ప్రతిపాదన ప్రతిపక్ష పరిశీలనలో వున్నాయి. వైద్య శాఖమంత్రి శ్రీ కె. రాజమల్లు శ్రీ కె. కోటయ్య వేసిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

సెంట్రల్ పౌల్ట్రీ బ్రీడింగ్ ఫారం

(భారత ప్రభుత్వము)

ఇట్ లెగారన్ పుల్లెట్ మరియు బ్రీడర్ స్టాక్ కొరకు బ్రీడ్ అయిన గ్రుడ్లతో పొదిగబడిన రోజు వయస్సుకలిగిన కోడి పిల్లలు కలవు. ఫీమేల్ చిక్స్ ఒక్కొక్కటి రు. 2.20 మరియు పుల్లెట్ అండ్ చిక్ ఒక్కొక్కటి రు. 1.01 (ప్యాకింగ్ మరియు పోస్టేజీ వారి అదనం) లభించు ప్రదేశము సెంట్రల్ పౌల్ట్రీ బ్రీడింగ్ ఫారం అలే మిర్క్ కాలని, బొంబాయి-400065 (టెలిఫోను నం. 602515) కోడి పిల్లలు రాజకీయ పార్టీకి చెందిన రక్షణ సమ్ముల సమీపదరులకు మరియు పశువైద్యులకు ఎక్కువ రాయితీ సంప్రదించండి

davp 539 (35) 74.

వర్తీకృత ప్రకటన

బిల్డింగ్ అమ్మకమునకు

విజయవాడ, గాంధీ నగరం, ఆంధ్ర రత్న రోడ్, 4 రోడ్డుకూడలిలో నివాసమునకు వ్యాపారమునకు వీలగును. వివరములకు: నారాయణ్, వాతపోస్టాఫీసుదగ్గర, ఆంధ్ర రత్న రోడ్, విజయవాడ, ఫోను: 74286

ఆదివారం అనుబంధం

అంకాల ఆర్ట్ అకాడమీ ప్రదర్శనలో

రూపచిత్రకళా రచనలో కొత్త పోకడలు

శ్రీ వి.ఎస్.ఎస్. మూర్తి

